
# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**

వల్లభుడు రిటైరైన తర్వాత కూడా ఆఫీసుకి వెళ్లడం మొదలుపెట్టాడు. మామూలుగానే హడావుడిపడుతూ "లంచ్ బాక్స్ రెడీ చేశావా?" అని భార్యని సతాయించసాగాడు.

వల్లభుడు రిటైరైపోయాడని ఆ లొకాలిటీలో అందరికీ తెలుసు. కాని రోజూ మామూలుగానే లంచ్‌బాక్స్ తీసుకుని స్కూటరెక్కిపోతుండేసరికి అందరికీ రకరకాల సందేహాలొచ్చాయి.



"వదినా! అన్నయ్యగారు రిటైరైపోయారుగా? ఇదేమిటి రోజూ లంచ్ బాక్స్ తీసుకెళ్తున్నారు? ఎక్కడికెళ్తున్నారేమిటి?"

"అక్కయ్యా! బావగారు మళ్లీ ఉద్యోగం ఏమైనా సంపాదించారా?"

"ఏవోయ్ జానకీ? మీ వారేంటీ రిటైరై హాయిగా ఇంటిపట్టునుండక హడావుడీగా వెళ్తున్నారేమిటి? ఏదైనా ప్రైవేట్ జాబ్‌లో చేరారా?"

అందరూ జానకిని ప్రశ్నలతో విసిగించసాగారు. ఆమె వల్లభుడుని నిలదీసింది.

"ఇదేమిటండీ! మీరు రిటైరైనా రోజూ ఆఫీసుకెళ్లడం ఏమిటి?"

వల్లభుడు ఎగిరిపడ్డాడు.

"రిటైరైతే ఇక మూలు కూర్చోవాలా? ఇంట్లో కూర్చుని ఏం చెయ్యమంటావు?"

"అందరూ ఏం చేస్తున్నారో గమనించి మీరూ అదే చేయండి. పక్కింటి పురుషోత్తం అన్నయ్యను చూడండి. పిల్లల్ని రోజూ స్కూలుకు తీసుకెళ్తారు. మళ్లీ తీసుకొస్తారు. రైతు బజారెళ్లి చౌకగా ఉల్లిపాయలు, కూరగాయలు తెస్తారు. రేషన్ షాపులో కందిపప్పు, పామాయిల్ వగైరా!"

జానకి మాటల్ని అడ్డుకుంటూ "వాడి సంగతి నా దగ్గరెందుకు చెప్తావు? వాడుట్టి పీనాసి వెధవ" అన్నాడు రుసరుసలాడుతూ.

"పొదుపుగా వుండడం పీనాసితనమా? మీదంతా విడ్డూరం కాకపోతేను" అన్నది జానకి.

"సరే! సరే! నన్ను ఇంకొకళ్లతో పోల్చకు. మంచిది కాదు" అని విసవిసలాడుతూ వెళ్లిపోయాడు.

రిటైరైనా రోజూ ఆఫీసుకు వస్తున్న వల్లభుడిని కొన్నాళ్లు మామూలుగానే ట్రీట్ చేశారు కొలీగ్స్.

తమ పనుల్లో సలహాలివ్వడం, జోక్యం చేసుకోవడం చూసి దూరంగా వుంచసాగారు.

ఇదివరకటిలా 'రావోయ్! కేంటీన్‌కెళ్లి టీ తాగుదాం' అని ఎవరూ అనడం లేదు. అటెండర్లు సైతం గౌరవంగా చూడడంలేదు.

ఒకరోజు కోటేశ్వర్రావనే కొలీగ్ వల్లభుడిని అడిగాడు.

"ఏవోయ్ వల్లభుడూ! నీ రిటైర్‌మెంట్ బెనిఫిట్సన్నీ వచ్చాయిగా! రోజూ ఆఫీసుకెందుకు వస్తున్నావు?"

"ఇంట్లో ఏం తోస్తుందోయ్! జస్ట్ టైం పాస్" అన్నాడు వెలవెలపోతున్న ముఖంతో.

"మా బామ్మర్దికి బార్ అండ్ రెస్టారెంట్ వున్నదోయ్! నమ్మకమైన మనిషుంటే చూడు బావా అన్నాడు. కౌంటర్లో కూర్చుని కేష్ వసూలు చేయడమే. మంచి జీతం ఇస్తాడు. పెగ్గులు, ఫుడ్ ఫ్రీ కూడా!"

"ఛీ..ఛీ...నాకు ఆ వాసనే పడదు" అని అసహ్యించుకున్నాడు వల్లభుడు.

భర్త ఇంటిపట్టున వుండడం, లంచ్‌బాక్స్‌కోసం హైరానపడకపోవడం జానకికి రిలీఫ్‌గా వుంది. వల్లభుడు దిగులుపడినట్లు కనిపించాడు. ఆయనకు ఏమీ తోచడం లేదని అనుకున్నది జానకి.

"ఏవండీ! పిల్లల్ని ఆటోలో పంపించడం కంటే, మీరు తీసుకెళ్లి స్కూల్లో వదిలి, మళ్లీ తీసుకురావడం మంచిదికదా! ఈ మధ్య ఆటోలు యాక్సిడెంట్లు అవుతున్నాయని టీవీల్లో చూపిస్తున్నారు" అన్నది.

"వూ..." అన్నాడు అయిష్టంగా.

ఇష్టంలేకపోయినా వల్లభుడు కోడలు సంతోషిస్తుందని భార్య ఇచ్చిన సలహాతో మనమళ్లను స్కూలుకి తీసుకెళ్తున్నాడు. ఇక నెమ్మదిగా "రైతు బజార్లో ఉల్లిపాయలు ఆర్రూపాయలట. కిరాణాకొట్లో ఇరవై చెప్తున్నాడు. ఖాళీనే గదా వెళ్లిరండి" అని సంచీ చేతికిచ్చింది.

"హూ..." అని విసురుగా సంచీ తీసుకుని వెళ్లాడు. కొండవీటి చాంతాడంత క్యూలో చెమటలు కక్కుకుంటూ గంటన్నర నిలబడి ఉల్లిపాయలు తెచ్చి పడేశాడు.


"ఇంకోసారి ఉల్లిపాయలు తెమ్మని చెప్పకు" అని కేకలు పెట్టాడు.

"పోనీ కూరగాయలైనాతెండి. వాటికి క్యూలో నిలబడే పనేవుంది?" అని పురమాయించింది జానకి.

రెండు మూడుసార్లు రైతు బజారెళ్లి కూరగాయలు తెచ్చాడు. ఇక తర్వాత అదీ లేదు.


పోనని మొండికెత్తాడు. పిల్లల్ని స్కూలుకి తీసుకెళ్లడం కూడా తన వల్ల కాదన్నాడు. ఏ పనీ చెప్పొద్దని వార్నింగ్ ఇచ్చాడు.

టిఫిన్ చేసి టీవీముందు కూర్చోవడం. విసుగుపుడితే పెరట్లో వేపచెట్టు కింద పడక కుర్చీలో కూర్చుని శూన్యంలోకి చూస్తూ వుండడం చేస్తున్నాడు.



## సూర్య ప్రశంసలు

బిజీ అండ్ క్రేజీ హీరో సూర్య చూడ్డానికి ఎంతో సింపుల్‌గా వుంటాడు. మంచి హీరోగా కాకుండా మంచి మనిషిగా కూడా అతని పేరుంది. తాజాగా సూర్య తన విశాలహృదయాన్ని చాటుకున్నాడు. 'గజినీ' సినిమాలో తనకంటే హిందీ 'గజినీ'లో ఆమీర్ ఖానే చాలా బాగా చేసాడని తెగ ప్రశంసలు కురిపించాడు సూర్య. తను ధరించిన పాత్రని మరో భాషలోని మరో హీరో చేస్తే ఇంతగా మెచ్చుకోవడం గొప్ప విశేషమే కదా!



కొన్నాళ్ళ తర్వాత గొణుక్కుంటున్నాడు తనలో తనే.

పిలిస్తే గూడా తొందరగా పలకడం లేదు. 'వూఁ' 'ఆఁ' అంటున్నాడు. ముఖంలో కళ తగ్గిపోయింది.

రోజూ గడ్డం గీసుకుని ట్రిమ్ముగా తయారయ్యేవాడు. అసలు గడ్డం జోలికే పోవడం లేదు.

మూడు నెలలైనా క్రాఫ్ చేయించుకోలేదు. కాకిగూడులా చిందరవందరగా వుంది తల.

"క్రాఫ్ చేయించుకోరేమిటి? చూడండి ఎలా పెరిగిపోయిందో?" అని జానకి హెచ్చరించినా పిచ్చివాడిలా ఒక చూపు చూసి పిచ్చి నవ్వు నవ్వాడు.

జానకి గుండె భయంతో జల్లుమంది.

"అత్తయ్యా! మావయ్యగారేమిటి జుట్టుపెంచుతున్నారు. గడ్డం చేసుకోవడంలేదు. ఏదైనా మొక్కువుందా?" అని కోడలు అడిగింది.

జానకికి ఏం చెప్పాలో తోచలేదు.

"నాకేం తెలుసు? ఏవైనా చెప్తారా? పెడతారా? అదోరకం మనిషి" అన్నది నిష్ఠూరంగా.

జానకి జుట్టు గురించి, గడ్డం గురించి హెచ్చరిస్తుంటే, ఒకరోజు మండి పడ్డాడు.

"నా గడ్డం నీకేం అడ్డమే" అని కేకలు పెట్టాడు.

"అయ్యో! ఇప్పుడు నేనేమన్నాననీ, కోడలు వింటే ఏమనుకుంటుంది? బాగానే ఉంది వరస. మీ గడ్డం మీ ఇష్టం. మూరెడు కాకపోతే బారెడు పెంచుకోండి" అన్నది రుసరుసలాడుతూ.

వల్లభుడికి ఏ విషయంమీద ఆసక్తి లేకపోవడం, ఎంత చిన్నపని చెప్పినా నావల్ల కాదని మొండికెత్తడం, ఎప్పుడూ దిగులుగా, తనలో తను గొణుక్కోవడం, పిచ్చి నవ్వులు నవ్వడం చూసి ఒకరోజు కోడలు అన్నది.

"అత్తయ్యా! మావయ్యగారిని ఒకసారి డాక్టర్‌కి చూపిస్తే మంచిదేమో?"

జానకి వులిక్కిపడింది. భయంతో ఆమె గుండె కొట్టుకుంది వేగంగా. వళ్లు జలదరించింది.

కోడలివైపు అనుమానంగా చూసింది.

"డాక్టర్ దగ్గరికా?" అన్నది.

"ఔనత్తయ్యా! మావయ్యగారికి ఆరోగ్యం బాగున్నట్లు లేదు" అన్నది.

"ఏం? ఎందుకలా అనుకుంటున్నావు? ఒక జ్వరంలేదు, దగ్గులేదు. బాగానే భోంచేస్తున్నారు"

"మావయ్యగారు ఇదివరలా లేరు. రిటైరైన తర్వాత దిగులుగా వుంటున్నారు. మానసికంగా ప్రశాంతత లేనట్లుంది. మనం నెగ్లెట్ చేస్తే పిచ్చిలోకి....!"

"పిచ్చిలోకా...?"

"ఔనత్తయ్యా! మా బాబాయికి ఇట్లాగే అయింది. పిచ్చాసుపత్రిలో చానాళ్ళున్నారు"

జానకి బెంబేలెత్తిపోయింది. కొడుకు రాగానే కోడలు చెప్పిన విషయం చెవినవేసింది.

"సర్లేమ్మా! సైక్రియాట్రిస్ట్ దగ్గరికి తీసుకెళ్తాలే" అన్నాడు చంద్రం.

***

ఒకరోజు చంద్రం వల్లభుడు దగ్గరకొచ్చి "నాన్నా! ఒకసారి డాక్టర్ దగ్గర కెళ్ళొద్దాం పద" అన్నాడు.

"డాక్టర్ దగ్గరికా? ఎందుకు? నాకేం పిచ్చా?" అన్నాడు కోపంగా గు రుముతూ.

చంద్రం బిత్తరపోయాడు. తండ్రి కూల్‌గా వుంటాడు ఎప్పుడూ! త మామూలుగా మాట్లాడతాడు. అంత కోపంగా వుండడం అరుదు. ఇ డేంటి? ఇలా మండిపడుతున్నాడు. మెంటల్ బ్యాలన్స్ తప్పిందేమో? అనుమానం కలిగింది.

"అదికాదు నాన్నా! నువ్వు ఈ మధ్య సరిగా భోజనం చెయ్యడంలే చెప్పింది. ఒకసారి డాక్టర్ దగ్గరకెళ్లి బి.పి, షుగర్ చెక్ చేయిద్దావని. ఎ కైనా మంచిదని..." అన్నాడు నీళ్ళు నములుతూ.


"పనీపాటా లేనోణ్ణి. ఆదాయం లేదు. కుండలు కుండలు తిం ఏం?" అని ఎగిరిపడ్డాడు వల్లభుడు.

"ఇప్పుడేం పోయింది? డాక్టర్ దగ్గరకెళ్ళొస్తే నష్టమేమిటి?" తండ్రికి నచ్చజెప్పి బలవంతంగా ఆటోలో ఎక్కించి తల్లీ, కొడుకులు



## మానసిక ప్రశాంతత

క్రేజీ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అందగత్తే కాదు, గడుసు పిల్ల కూ 'మనం ఎంత సాధించినా అసంతృప్తి మనల్ని వెంటాడుతుంటుంది. క మనం సాధించిన దానితో సంతృప్తి పడినప్పుడు మనసెంతో తృప్తి వుంటుంది' అంటుంది. 'అసంతృప్తి మనల్ని ఎప్పుడూ వేధిస్తుంటుం అందుకనే మనకు లభించిన దాంతో మనం సంతృప్తి పడినప్పుడే మాన ప్రశాంతత లభిస్తుంది' అని కనబడ్డవాళ్లందరికీ ఉపన్యాసాలు దంచేస్తో



భుడిని సైక్రియాట్రిస్ట్ దగ్గరికి తీసుకెళ్లారు.

***

సైక్రియాట్రిస్ట్ వల్లభుడిని అతని ఉద్యోగం గురించి పని గురించి సర దాగా కొన్ని ప్రశ్నలు అడిగాడు. బి.పి., షుగర్‌వంటివి చెక్ చేయించాడు.

జానకిని ఏకాంతంలో కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టాడు.

"ఆయనకి ఎందులోనూ ఆసక్తిలేదండీ. ఏ పని చెప్పినా చెయ్యరు. ఈమధ్య చిరాకు, కోపం ఎక్కువయ్యాయి. ఎప్పుడూ ఒంటరిగా చెట్టుకింద పడక్కుర్చీలో కూర్చుని ఆకాశంలోకి చూస్తుంటారు. తనలో తనే మాట్లాడు కుంటారు. నవ్వుకుంటుంటారు. మాకు భయంగా వుందండీ" జానకి తన గోడు వెళ్లబోసుకుంది.

"భయపడకండి. ఇది సీరియస్ కేసు కాదు. ఇందులో రాసినట్లుగా చేయండి. త్వరలోనే మామూలు మనిషవుతారు" కేసు స్టడీ చేసిన సైక్రి యాట్రిస్ట్ ప్రిస్క్రిప్షన్ రాసిన కాగితం ఇచ్చాడు.

అది చదివి చంద్రం జానకి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"ఇలా చేయక తప్పదంటారా డాక్టర్?" అడిగాడు చంద్రం.

"తప్పదు. అసలు సంగతి అది" నవ్వాడు డాక్టర్.

"ఇరుగు పొరుగు వాళ్లకి తెలిస్తే బాగుండదేమోరా?" సంశయిస్తూ అన్నది జానకి.

"తెలియాల్సిన అవసరం ఏంటమ్మా!" అన్నాడు చంద్రం.

"గోడలకు చెవులుంటాయిరా బాబూ! నీకు తెలీదు" అన్నది జానకి.

"ఐనా తప్పదుగదమ్మా!" అన్నాడు చంద్రం.

***

చంద్రం ఆఫీసుకు బయల్దేరుతూ "నాన్నా! సెలూన్‌కి వెళ్లి క్రాఫ్ చేయిం చుకో" అంటూ పర్సుతీసి సరికొత్త వందరూపాయల నోటు తీసి ఇచ్చాడు.

వల్లభుడి కళ్లు మెరిశాయి.

ముఖంలో ఆనందం నాట్యం చేసింది.

"అలాగేరా!" అంటూ డ్రెస్ చేసుకుని సెలూన్‌కి బయల్దేరాడు.

సెలూన్‌నుంచి వస్తూనే "ఏమేవ్ వేడినీళ్ళు పెట్టు. కుంకుడు కాయలు కొట్టు" అన్నాడు హుషారుగా.

తలంటు స్నానం చేశాక చాలా ఆనందంగా కనిపించాడు వల్లభుడు.

ఆ సాయంకాలం డెభై రూపాయలు జానకి చేతికిచ్చి చిరునవ్వు నవ్వాడు.

"ఏమిటండీ ఇది? ఎక్కడివి?" అడిగింది జానకి.

"నా సంపాదన" గర్వంగా అన్నాడు వల్లభుడు.

ముసి ముసి నవ్వులు నవ్వుకుంది. కొడుకు వంద రూపాయలు ఇవ్వడం ఆమె గమనించింది. సెలూన్‌లో ఖర్చయిన ముప్ఫై పోను మిగి లింది ఆమెకు ఇచ్చాడు.

మర్నాడు సంచీ చేతికిచ్చి "రైతు బజార్లో కూరగాయలు తెండి. ఆకు కూరలు మర్చిపోకండి" అన్నది.

వల్లభుడు సీరియస్‌గా చూశాడు.

జానకి రెండు వందల రూపాయలు చేతిలో పెట్టింది.

వల్లభుడు ప్రసన్నుడయ్యాడు.

హుషారుగా బయల్దేరాడు.

ఇక మామగారికి ఏ పని చెప్పినా డబ్బు ఇవ్వడం గమనించి కోడలు అడిగింది.

"అత్తయ్యా! ప్రతిదానికీ మీరు మామయ్యగారికి డబ్బిస్తున్నారెందుకు? ఆయన దగ్గరలేవా? నెలనెలా పెన్షన్ వస్తుందిగా?"

జానకి నవ్వింది.

"డబ్బులేక కాదు. ఆయన ఉద్యోగం చేసేటప్పుడు లంచం ఇవ్వందే ఏ పనీ చెయ్యడం అలవాటు లేదట. రిటైరైనాక లంచం ఇచ్చేవాళ్ళు లేక దిగులు పడిపోయారట. అదే ధ్యాసలో వుండిపోయి మానసిక వ్యాధిలోకి దిగిందట. అందుకని ఏ పని చెప్పినా ఆయనకి డబ్బు ముట్టజెప్పుంటే సంతో షపడిపోతారట. లేకపోతే ముందు ముందు పిచ్చి ముదిరే అవకాశం వుందట. డాక్టర్ చెప్పాడు. అంతా ఖర్మ" అన్నది జానకి.

"ఏమిటో డబ్బు పిచ్చి. ఏం చేసుకుంటారో?" అన్నది కోడలు.

"నా సంపాదన అంటూ నాకే ఇస్తారు. ఉద్యోగంలో ఉన్నప్పటి అల వాటు మరి" అని ముసి ముసి నవ్వులు నవ్వింది జానకి.

☆



## రియాసేన్ ఆనందం

రియాసేన్ మోడలింగ్, హిందీ సినిమాల్లో నటిస్తూ తన పుట్టిన ఊరు కోలకతాని ఎంతగానో మిస్సవుతుంటుందిట. అయితే ఇటీవల ఆమె రీతూ పర్ణ ఘోష్ దర్శకత్వంలో ఓ బెంగాలీ సినిమాలో నటించింది. ఈ సినిమా గురించి కంటిన్యూగా కొన్నాళ్లు కోలకతాలోనే వుంది రియా. తనకిష్టమైన కోలకతాలో షూటింగ్ పుణ్యమాని కొన్నాళ్లు గడిపినందుకు తెగ ఆనందప డిపోతోంది రియా!

